# ఉప్పలపాటి సత్యనారాయణ



ఉప్పలపాటి వెంకట సుబ్బయ్య, చెంచు పున్నమ్మ గారి 6 మంది సంతానంలో మొదటి సంతానం గా ఉప్పలపాడు లో ఉప్పలపాటి సత్యనారాయణ గారు జన్మించారు వీరు పుట్టిన ఊరునే ఇంటి పేరుగా పొందారు. వీరి ధర్మపత్ని వెంకట సుబ్బమ్మగారు.

సత్యనారాయణ గారి తండ్రిగారు చిన్నప్పుడే దూరమైపోవడం వలన కుటుంబ భారాన్ని భుజాలమీద వేసుకొని అందరి బాధ్యతలు నిర్వర్తించారు. ఎల్లప్పుడూ సత్యానికి ప్రాధాన్యతనిచ్చి సార్ధక నామధేయుడిగా నిలిచారు. వీరు ఎంచుకున్న వృత్తి కరణీకం అదే ఆయనకు జీవితాంతం శరణం. వీరికి ఊరి ప్రజల సహకారంమెండుగా ఉండేది. వీరు చేకూరపాడు గ్రామానికి కరణంగా మరియు ఊరి పెద్దగా ఉండి ఇక్కడ స్థాపించినటువంటి శ్రీ వేణుగోపాలస్వామి సంస్కృతోన్నత పాఠశాలకు అనుమతుల కోసం అనేక పర్యాయములు హైదరాబాదుకు వెళ్లి అక్కడి పెద్దలను ఒప్పించి అనుమతి తేవడంలో వీరి కృషి భగీరథ ప్రయత్నం గా చెప్పవచ్చు. ఆద్యులుగా ఉండి ఆయన శాయ శక్తుల శ్రమించి పాఠశాలకు కావలసిన గ్రాంట్లు అన్నియు తిరిగి తీసుకురాగలిగారు. పాఠశాల ఏర్పడిన తర్వాత కమిటీ మెంబర్ గా ఉండి ఉపాధ్యాయుల నియామకాల్లో వీరి వంతు సహాయసహకారాలు అందించారు. వీరు ఏ పని చేసినా ధనాకాంక్ష లాభాపేక్ష లేకుండా సేవాధృకప్ధంతో నిర్వర్తించేవారు. వీరు జీవితాంతం స్వశక్తితో జీవించారు.

25/05/2002 తేదిన స్వర్గస్తులైనారు